

దోర్నకల్ గాంధీ సెంటర్‌లో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న దోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



మహబూబాబాద్ శివారు శనిగపురం పొలాల్లో మహిళా రైతులతో కలిసి కాంగ్రెస్ జెండాలను ప్రదర్శిస్తున్న నాయకులు

ఊరూరా.. రుణమాఫీ పండుగ

- మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో ఊరేగింపులు
- టపాసులు పేల్చి సంబరాలు, బైక్ ర్యాలీలు
- ముఖ్యమంత్రి ఫ్లెక్సీలకు రైతులు, నాయకుల క్షీరాభిషేకం

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 18 : జిల్లాలో రైతు రూ2 లక్షల రుణమాఫీ ప్రారంభం కావడంతో అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. గురువారం రుణమాఫీకి సంబంధించిన నిధులు విడుదల చేయడంతో కర్షకులు, కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాగా, రుణమాఫీ నిధులు విడుదల చేసిన సందర్భంగా.. రైతు వేదికల్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో పాటు మున్సిపాలిటీలు, మండలకేంద్రాలు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి ర్యాలీలు తీశారు. సీఎం ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. రుణమాఫీని పురస్కరించుకొని రేవంత్‌రెడ్డి సైతం రైతులతో వీడియో కాన్ఫరెన్స్ జరిపారు. అన్ని రైతు వేదికల్లో రుణవిముక్తి పొందిన రైతులతో అధికారిక సమావేశాలను నిర్వహించి, సీఎం రేవంత్‌రెడ్డి వీడియో సందేశాన్ని తిలకింప చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, పార్టీ సీనియర్ నాయకులు, కిసాన్ సెల్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్ఎస్ఎస్‌యూ నాయకులు ఈ సంబరాలకు నేతృత్వం వహించారు.

మహబూబాబాద్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమాల్లో కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి అభిమన్యుడు, విద్యుత్‌శాఖ డీఈ విజయ్‌కుమార్, తహసీల్దార్ భగ

జిల్లా వ్యాప్తంగా సంబురాలు

వాన్‌రెడ్డి, వ్యవసాయధికారి తిరుపతిరెడ్డితో పాటు డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు తోట వెంకన్న, కాంగ్రెస్ నాయకులు చుక్కల ఉదయ్‌చందర్, ఏఈవోలు రాజ్యలక్ష్మి, సాయిచరణ్, మంగ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో కాంగ్రెస్ కార్యకర్తలు రైతు వేదిక ముందు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమ అనంతరం రైతు వేదిక ప్రాంగణంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ పట్ల గత ప్రభుత్వం అపహాస్యం చేసిందని, కాంగ్రెస్ చెప్పిన విధంగానే రుణమాఫీ చేయడం బీఆర్ఎస్‌కు చెప్పపెట్టు అని అన్నారు.



గూడూరులో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

జిల్లాలోని రైతు వేదికల్లో ..

జిల్లాలోని వివిధ రైతువేదికల్లో రుణమాఫీ సంబరాలు ఘనంగానిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతులు, అధికారులు శ్రద్ధగా విన్నారు.

- మరిపెడ మండలం గిరిపురం రైతు వేదికలో ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ మాట్లాడారు. రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, మండలంలో 23 వేల మందికి రుణమాఫీ జరగడం సంతోషకరమన్నారు. రఘువీర్‌రెడ్డి, కొమ్ము యుగేందర్‌రెడ్డి, రవినాయక్, శ్రీపాల్‌రెడ్డి, వ్యవసాయాధికారి వీరాసింగ్, తహసీల్దార్ సైదులు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.
- బయ్యారం మండలం కొత్తపేటలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ముసలయ్య, పీఏసీఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, రామునాయక్, ప్రవీణ్‌నాయక్, సురేష్, నాగేశ్వర్‌రావు, తహసీల్దార్ సాదియా సులానా, వ్యవసాయాధికారి రాంజీనాయక్‌పాల్గొన్నారు. గంధంపల్లి నుంచి బయ్యారం వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు.
- గూడూరు మండలం భూపతిపేట రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, పీఏసీఎస్ చైర్మన్ చల్లాలింగారెడ్డి, వ్యవసాయాధికారి రాకేష్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేష్‌రెడ్డి, ఏఈవోలు ఆలేఖ్య, పూనం చందర్, అన్వేష్, విజేందర్, వైజయంతి తదితరులు పాల్గొన్నారు.
- దంతాలపల్లిలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏఈవోలు దీక్షిత్, సందీప్, శిరీష, రైతులు పాల్గొన్నారు.
- డోర్నకల్ మండలం చిల్కోడు రైతు వేదిక వేడుకల్లో మాజీ సర్పంచ్ రాయిని వెంకటేశ్వర్‌రావు, ఏఈవో అవినాష్, తాళ్లూరి హనుమ, మాద శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, లోకేందర్, సుమీర్‌చంద్‌జైన్, శేఖర్, శ్రీనివాస్, మల్లేష్ పాల్గొన్నారు.
- చిన్నగూడూరులో తహసీల్దార్ మహబూబ్‌ఆలీ, ఉద్యానశాఖ అధికారి అనితశ్రీ, ఏఈవో విష్ణు, మురళీధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నవీన్, మేగ్యానాయక్ పాల్గొన్నారు.
- గార్ల రైతు వేదికలో జడ్పీటీసీ జాటోతు ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీపీ వెంకట్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్, మండల వ్యవసాధికారి కావటి రామారావు, వెంకట్‌రెడ్డి, కృష్ణగౌడ్ పాల్గొన్నారు.
- కేసముద్రం రైతు వేదికలో ఎమ్మెల్యే మురళీనాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్‌లు అంబటి మహేందర్‌రెడ్డి, అల్లం నాగేశ్వర్‌రావు, మండల వ్యవసాధికారి బానోత్ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.
- కురవి మండలం గుండ్రాతిమడుగు రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, గార్లపాటి వెంకట్‌రెడ్డి, వీరభద్రం, రామునాయక్,

మిగతా 8వ పేజీలో..



మాటేడులో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అద్వైత్‌కుమార్‌సింగ్

రైతు రుణమాఫీ అమలుకు పక్కా చర్యలు

- అన్ని బ్యాంకుల్లో హెల్ప్‌డెస్క్‌ల ఏర్పాటు
- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో వ్యవసాయ, సహకార అధికారులు, బ్యాంకర్లతో రైతు రుణమాఫీ పథకంపై గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 27,249 మంది రైతులకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్వల్పకాలిక పంట రుణాలు 12 డిసెంబరు 2018 నుంచి మంజూరైన, రెన్యూవల్ అయి 9 డిసెంబరు 2023 నాటికి బకాయి ఉన్నపంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని వెల్లడించారు. మొదటివిడత రూ.లక్ష వరకు, రెండోవిడత రూ. 1.50 లక్షల వరకు, మూడోవిడత రూ.2లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసీల్ధార్‌కార్యాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 60 బ్యాంకులు, ఆరు సహకార బ్యాంకులు, 18 సహకార సొసైటీల ద్వారా నేరుగారైతుల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ అవుతుందని చెప్పారు. ప్రతీ బ్యాంకుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు రుణమాఫీ పథకంలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్ లైన్ నెంబర్లు జి.సుమలత ఏఎస్‌వో సెల్: 70360 81844, సుధాకర్ సెల్: 99594 93403, అరవింద్ సెల్: 93810 97902లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఈ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా అధికారులు కె.అభిమన్యుడు, సత్యనారాయణ, మూర్తి, జి.సారయ్య పాల్గొన్నారు.

తులారం ప్రాజెక్టు నీటి విడుదల



బీఎస్ గుప్తా తులారం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్న కోరం కనకయ్య

బయ్యారం, జూలై 18 : మండలంలోని వినోభానగర్ సమీప బీఎస్‌గుప్తా తులారం ప్రాజెక్టు నీటిని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తూంగుండా నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేసి తీరుతుందన్నారు. ఆగస్టు 15 నాటికి రైతులకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం నెలరోజుల ముందే ఆ ప్రక్రియ ప్రారంభించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుందన్నారు. 6 గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలు ఎలాంటి సందేహాలు పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని విమర్శించారు. నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న పోడు భూముల సమస్యకు కూడా త్వరలోనే పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసలయ్య, బయ్యారం పీఏసీఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్ నాయక్, వేల్పుల శ్రీనుతో పాటు గౌరారం, వినోభానగర్, కోడిపుంజుల తండా, బాలాజీపేట ప్రాంత రైతులు పాల్గొన్నారు.

వందేళ్ల ప్రజాపోరాటంలో సీపీఐ..

- ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్టుల త్యాగాలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎర్రజెండాను ఆదరించాలి
- రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కురవి, జూలై 18 : దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) వందేళ్లుగా ప్రజాపోరాటాలు నిర్వహిస్తూ, పేదలపక్షాన నిలుస్తోందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కురవి మండల కేంద్రంలోని ఈశ్వరసాయి ఫంక్షన్‌హాల్లో గురువారం సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ జెండాను రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. వందేళ్ల ప్రజాపోరాటంలో నిలబడి శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఏకైక పార్టీ సీపీఐ అని చెప్పారు. నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడుతూ నిస్వార్థంతో పనిచేస్తూ గ్రామాల్లో సీపీఐని విస్తరింప చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఖాళీ అవుతు న్న నేపథ్యంలో సీపీఐని బలోపేతం చేసుకోవాలని కోరారు. రాబోయేరోజుల్లో పొత్తుల కోసం వెంపర్లడమని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ ఎక్కువ స్థానాల్లో పోటీ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

బలమైన శక్తిగా ఎదగాలి..

దేశంలో వచ్చిన ప్రగతిశీల మార్పుల వెనుక కమ్యూనిస్టుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని కూనంనేని సాంబశివరావు అన్నారు. గ్రామ గ్రామాన సీపీఐని విస్తరింప చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన శక్తిగా ఎదగాలని సూచించారు. అందుకు పార్టీ శ్రేణులు ప్రణాళికలు తయారు చేసుకుని సన్నద్ధం కావాలన్నారు. మహబూబాబాద్ జిల్లాలో సీపీఐ పటిష్టతకు ఆహర్నిశలు శ్రమించాలన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, మునిసిపల్ ఎన్నికల్లో ఎర్రజెండాను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, బి.అజయ్‌సారథిరెడ్డి, కట్టెబోయిన శ్రీనివాస్, కురవి మండల కార్యదర్శి కర్నం రాజన్న, పొగుల శ్రీనివాస్‌గౌడ్, నెల్లూరు నాగేశ్వర్ రావు, పెరుగుకుమార్, వరిపెల్లి వెంకన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, సాంబలక్ష్మి, ఓమ బిక్షపతి, నవీన్, బాలకృష్ణ, రషీద్ పాల్గొన్నారు.



కురవిలో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తున్న కూనంనేని సాంబశివరావు

వ్యాధుల నివారణకు దృష్టి సారించాలి

- దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా పాలకవర్గం కార్యక్రమాల చర్యలు చేపట్టాలి
- ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్



సమావేశంలో తమకు బిల్లులు రాలేదని ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న కౌన్సిలర్లు జనార్ధన్, సంధ్యారాణి

డోర్నకల్, జూలై 18 : సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మునిసిపల్ పాలకవర్గం దృష్టి సారించాలని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. డోర్నకల్ మునిసిపల్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం చైర్మన్ వాంకుడోతు వీరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. ప్రస్తుత వర్షాకాలంలో దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా పాలకవర్గం శానిటేషన్, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత సీజనల్‌లో డెంగీ, మలేరియా, డయేరియా ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. మునిసిపాలిటీలో తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు మూడేళ్లవుతున్నా ఇప్పటి వరకు తమకు ఇవ్వలేదని కౌన్సిలర్లు తేజావత్ సంధ్యారాణి, పోటు జనార్దన్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అప్పులు తీసుకువచ్చి తాము అభివృద్ధి పనులు చేపట్టామని, బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. మునిసిపాలిటీలో పారిశుధ్యం, వీధి లైట్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని కౌన్సిలర్ అంకెపాక అరుణ సభ దృష్టికి తీసుకువచ్చారు. పారిశుధ్య కార్మికులు ఎక్కడ పనులు నిర్వహిస్తున్నారో అర్థం కావడంలేదని అన్నారు. మెయిన్‌రోడ్డు వరకే పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేస్తున్నారని, మిగతా వార్డుల వైపు వారు కన్నెత్తి చూడడంలేదని, వారు పన్నులు కట్టడం లేదా అని మండిపడ్డారు. డోర్నకల్ మునిసిపాలిటీకి రూ.25 కోట్లు అమృత్ ద్వారా నిధులు మంజూరయ్యాయని, దీంతో తాగునీటి సమస్య తీరనుందని ఎమ్మెల్యే తెలిపారు. కౌన్సిలర్లు బసిక అశోక్, హేమచంద్రశేఖర్, జర్పుల వీరన్న, శీలం భాగ్యలక్ష్మి, సురేందర్‌జైన్, కొత్త రాధిక, పర్వీన్‌సుల్తాన, బోడ అమల, మౌనికజైన్, బోరగళ్ల శరత్‌బాబు పాల్గొన్నారు.

టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

జిల్లా విద్యాశాఖాధికారి రామారావు



మానుకోటలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్థినులతో మాట్లాడుతున్న రామారావు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై 18 : పదో తరగతి ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించటంతో పాటు 10 జీపీఏ వచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖాధికారి రామారావు అన్నారు. మహబూబాబాద్ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాన్ని గురువారం డీఈవో సందర్శించి వంట గది, తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో పాఠశాల ప్రాంగణంలో నీరు నిల్వఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వంట పాత్రలు, కూరగాయలు శుభ్రంగా కడిగి వంట చేయాలన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. డీఈవో వెంట జీసీడీవో విజయసుశీల, జీసీడీవో విజయకుమారి ఉన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించాలి..

కురవి : విద్యార్థులు కనీస సామర్థ్యాలు పెంపొందించాలని డీఈవో రామారావు అన్నారు. రాజోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆకస్మీకంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా స్కూళ్లకు వచ్చే విధంగా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రవికుమార్, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, దామోదర్, వెంకన్న, సురేష్, రాజేశ్వరి, వసంత, కాశీనాథ్, భవాని, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

అంతర్ జిల్లా దొంగ అరెస్టు

- రూ.1.62 లక్షల విలువైన వెండి, బంగారం స్వాధీనం
- టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్



అంతర్ జిల్లా దొంగ అరెస్టు చూపుతున్న టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్ రూరల్, జూలై 18 : మహబూబాబాద్ జిల్లా కేంద్రం మహర్షి స్కూల్ వద్ద వాహనాల తనిఖీల్లో గురువారం అంతర్‌జిల్లా దొంగను పట్టుకున్నట్లు టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం. మహబూబాబాద్ మండలం దర్గాతండాకు చెందిన కోట్ల ముత్యాలరావు పల్సర్ బైక్‌పై వస్తుండగా పట్టణ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకోగా, నెంబర్‌ప్లేట్ లేని పల్సర్‌బైక్ ఉన్నట్లు గుర్తించారు. అది స్వాధీనం చేసుకుని విచారించగా గతంలో ముత్యాలరావు పలు దొంగతనాల కేసుల్లో అరెస్టై జైలుకు వెళ్లినట్లు చెప్పారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత పలుచోట్ల దొంగతనాలు చేసినట్లు నేరం ఒప్పుకున్నాడు. నెహ్రూసెంటర్‌లోని ఓ బైక్‌తో పాటుపట్టణంలోని పలు కాలనీల్లో దొంగిలించిన బంగారం, వెండి, సెల్‌ఫోన్‌లను అపహరించినట్లు పేర్కొన్నారు. సుమారు వాటి విలువ రూ.1.62 లక్షలు ఉంటుందని చెప్పారు. వాటిని విక్రయించేందుకు మహబూబాబాద్‌కు వస్తున్న క్రమంలో వాహనాల తనిఖీలో పట్టుబడినట్లు పేర్కొన్నారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, క్రైమ్ సిబ్బందిని, డీఎస్పీ తిరుపతిరావును ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్ అభినందించారు.

భూ తగాదా కేసులో నలుగురికి జైలు

వివరాలు 8లో..

హౌసింగ్ బోర్డు కాలనీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు



మహబూబాబాద్ హౌసింగ్‌బోర్డు కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న తక్కెళ్లపల్లి రవీందర్‌రావు

మహబూబాబాద్ టౌన్, జూలై 18 : హౌసింగ్ బోర్డుకాలనీ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. మహబూబాబాద్ మునిసిపల్ 17వ వార్డు పరిధిలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు సీడీపీ నిధుల నుంచి రూ.5 లక్షలతో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రవీందర్‌రావు మాట్లాడుతూ కాలనీకి ఒక అభివృద్ధి కమిటీని వేసుకుని అంతా కలిసిమెలసి ఉంటూ ఎవరికి ఆపద వచ్చినా కలిసికట్టుగా వారికి అండగా నిలుస్తున్న హౌజింగ్ బోర్డు కాలనీవాసులు అందరికి ఆదర్శనీయమన్నారు. కాలనీవాసులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని స్పష్టం చేశారు. మున్ముందు కూడ కాలనీ అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్‌రావు, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, కొండపల్లి కరుణాకర్‌రెడ్డి, రామసహాయం వెంకట్‌రెడ్డి, మంగలంపల్లి కన్న, జెరిపోతుల వెంకన్న, కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గుగులోతు బాలునాయక్, కార్యదర్శి నర్సిరెడ్డి, కోశాధికారి లింగన్న, పుచ్చకాయల రామకృష్ణ, మడత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంచగూడెంలో భరత్ సంస్మరణ సభ

ప్రజా సమస్యలపై పోరాడిన జనశక్తి నేత

పాల్గొననున్న అరుణోదయ విమలక్క, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వీరేశం

వివరాలు 8లో..

అటవీ శాఖలో బదిలీలు

వరంగల్ క్రైం, జూలై 18: భద్రాద్రి కొత్తగూడెం జోన్ పరిధిలోని అటవీ శాఖలో ఉద్యోగుల బదిలీలు జరిగాయి. గురువారం హనుమకొండ అటవీ శాఖ కార్యాలయంలో బదిలీల కౌన్సెలింగ్ జరిగింది. జోన్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో జరిగిన బదిలీల్లో 106 మంది స్థాన చలనం చెందారు. బదిలీ అయిన వారిలో 27 డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, 53 సెక్షన్ ఆఫీసర్లు, 19 సీనియర్ అసిస్టెంట్లు, 7 సూపరింటెండెంట్లు ఉన్నారు.

నేడు ఒకేషనల్ కళాశాలలో జాబ్‌మేళా



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వృత్తి విద్యా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కేయూ క్యాంపస్, జూలై 18: ఈనెల 19న హనుమకొండ వృత్తి విద్యా జూనియర్ కళాశాలలో 2021-22, నుంచి 2023-24లో ఇంటర్మీడియెట్ ఒకేషనల్ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు అప్రెంటిషిప్ జాబ్‌మేళా-2024 నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బెడుదం శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కళాశాల అవరణలో జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జాబ్‌మేళాలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.7చొప్పున ఆర్‌డీఎస్‌డీ సంస్థ వారు శిక్షణకాలంలో ఇస్తారని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు హాజరయ్యే అభ్యర్థులందరూ రెండు జతల బయోడెటాతోపాటు రెండు ఫొటోలు, ఇంటర్, ఎస్సెస్సీ, ఆధార్‌కార్డుతోపాటు ఇతర విద్యార్హతల ధృవపత్రాలను తీసుకునిరావాలని సూచించారు. జాబ్‌మేళా కళాశాల ఆవరణలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఉదయం సెషన్‌లో పారామెడికల్, సాయంత్రం సెషన్‌లో ఇంజనీరింగ్, కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అప్రెంటిషిప్ సాగుతుందని స్పష్టం చేశారు. కాగా, విద్యార్థులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డీఐఈఓ ఎ.గోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వృత్తి విద్యాకళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ పి.దివాకర్, ఎన్‌ఎస్‌ఎఫ్ పీవో డాక్టర్ రేణుకుంట్ల ప్రవీణ్‌కుమార్, డాక్టర్ ఎస్.శ్రీనివాస్, అధ్యాపకులు ఎం.విష్ణుకాంత్, ఎం.రాజేంద్రప్రసాద్, పి.విజయకుమార్, ఎ.దిలీప్, ఖాదర్‌బాబా, డి.రవి, చౌహాన్, మహేందర్, జయపాల్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రిటైర్డు ప్రొఫెసర్ సుభాష్ మృతి

నివాళులర్పించిన ప్రొఫెసర్లు, విద్యార్థులు

కేయూ క్యాంపస్, జూలై 18: కాకతీయ యూనివర్సిటీ బయో టెక్నాలజీ విభాగం రిటైర్డు ప్రొఫెసర్ కారంపూడి సుభాష్ (76) గుండెపోటుతో మృతి చెందారు. గత 16న హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడివగా దుబ్బాకలోని తన స్వగృహంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు సభ్యులు తెలిపారు. సుభాష్‌కు ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.

1970లో వర్సిటీలో లెక్చరర్‌గా ఉద్యోగంలోకి చేరిన సుభాష్. ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందారు. వర్సిటీలో బాటనీ, బయోటెక్నాలజీ విభాగంలో బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా, వర్సిటీ అభివృద్ధి అధికారిగా, వసతి గృహాల సంచాలకుడిగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. ప్రొఫెసర్ సుభాష్ కేయూ పూర్వపు వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ జాఫర్ నిజాం పర్యవేక్షణలో డాక్టరేట్ సాధించారు. మృతి చెందిన ప్రొఫెసర్ సుభాష్ మృతికి సంతాపంగా గురువారం కేయూ బయో టెక్నాలజీలో విభాగాధిపతి డాక్టర్ శాస్త్రి తాడూరి నేతృత్వంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నూనె రామస్వామి, ప్రొఫెసర్ సదానందం, డాక్టర్ పొడేటి శ్రీనివాస్, ప్రొఫెసర్ క్రిష్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

మొగిళిచర్లలో అనధికారిక లేఔట్ తొలగింపు

వరంగల్ కార్పొరేషన్, జూలై 18: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్ మొగిళిచెర్ల శివారులో సర్వే నెంబర్ 178/2సి, 179సిలో మూడెకరాల విస్తర్ణంలో ఉన్న వ్యవసాయ భూమిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఔట్ ప్లాట్ల హద్దు రాళ్లను గురువారం బల్దియా అధికారులతో పాటు డీఆర్‌ఎఫ్ సిబ్బంది తొలగించారు. అనుమతి లేకుండా ప్లాట్లు చేసినందుకు గా ను లేఔట్‌ను తొలగించినట్లు ఏసీపీ ఖలీల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీబీవో ఖాజాషరీఫ్, చైన్‌మెన్ ప్రశాంత్‌తో పాటు డీఆర్‌ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

21న సింగర్ సనశ్రీ 8 గంటల నాన్‌స్టాప్ పాటలు

వడ్డెపల్లి, జూలై 18: హనుమకొండ న యీంనగర్‌లోని వాగ్దేవి కాలేజీలో ఈనెల 21న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 108 పాటలను నిరంతరంగా సింగర్ సనశ్రీ ఆలాపించనున్నట్లు కాకతీయ మ్యూజికల్ క్లబ్ సభ్యులు తెలిపారు. గురువారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సింగర్ సనశ్రీ మాట్లాడుతూ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ , తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఈ మూడు బుక్స్‌రికార్డ్స్ కోసం 108 మల్టీ లాంగ్వేజ్ పాటలను నాన్‌స్టాప్‌గా 8 గంటల పాటు ఆలాపించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తోట పూర్ణచందర్‌రావు, సిరాజొద్దీన్, తిరుపతయ్య, రంగు రఘుపతి, రాంమూర్తి, శ్రీమన్నారాయణ పాల్గొనున్నారు.

పరీక్షలు ముగిసిన విద్యార్థులు హాస్టల్ ఖాళీ చేయాలి..

కేయూ క్యాంపస్, జూలై 18: కాకతీయ యూనివర్సిటీలో తాజాగా పీజీ రెండో ఏడాది పరీక్షలు ముగిసిన విద్యార్థులు జూలై 20వ తేదీలోగా హాస్టళ్లు ఖాళీ చేయాలని కేయూ హాస్టల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్‌పీ రాజ్‌కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఖాళీ చేసిన విద్యార్థులు హాస్టల్ గదుల తాళాలను కేర్ టేకర్లు అప్పగించాలని స్పష్టం చేశారు. వర్సిటీ ఆదేశాలు పాటించని విద్యార్థుల గదులను స్వాధీనం చేసుకుని వర్సిటీ అధికారులే తాళాలు వేస్తామని పేర్కొన్నారు. తర్వాత వర్సిటీలో తలెత్తేపరిణామాలకు సిబ్బంది బాధ్యత ఉండదని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

ఐటీఐలో రెండో విడత ప్రవేశాల గడువు పొడిగింపు

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 18: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో రెండో విడత ప్రవేశాల దరఖాస్తుల గడువును ఈ నెల 21 వరకు పొడిగించినట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ జి.సక్రు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు http://iti.telangana.gov.in వెబ్‌పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు. ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 18: విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయురాలికి కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో వాసంతి షోకాజ్ నోటీసు జారీ చేశారు. హనుమకొండలోని వడ్డెపల్లి ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలను గురువారం జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసియా సిద్ధిఖి అనే ఉపాధ్యాయురాలు విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించారు. వర్క్ బుక్‌లను ఉపయోగించకపోవడం, విద్యార్థులకు వర్క్ బుక్స్‌ను ఇవ్వకపోవడం, పాఠశాల మౌలిక వసతులు పట్ల అవగాహన రాహిత్యాన్ని గుర్తించిన కలెక్టర్ ప్రావీణ్య.. ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించడంతో డీఈవో డి.వాసంతి ఆమెకు షోకాజ్ నోటీసు జారీ చేశారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

వరంగల్ మెడికల్, జూలై 18: షుగర్, గుండెవ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని ఈ నెల 19న శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎండోక్రైనాలజిస్టు డాక్టర్ ఇ.లక్ష్మణ్ కుమార్, కార్డియాలసిస్టు డాక్టర్ పీవీ అనిల్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పద్మాక్షి పాలిక్లినిక్‌లో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రూ.5వేల విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతోపాటు, మరో రూ.1500 విలువైన రెటినోపతి కంటి పరీక్షను సైతం ఉచితంగా నిర్వహిస్తామన్నారు. ఇతర వివరాలకు 9955996166, 91338933లలో సంప్రదించాలన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్ గౌడ్

న్యూశాయంపేట, జూలై 18: కుల గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచిన తర్వాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హనుమకొండ హంటర్‌రోడ్‌లోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో గురువారం ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీలు దూరం కావడంతోనే గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ తగ్గిందని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరిచి బీసీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. బీసీలుఅంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని.. బ్యాక్‌వర్డ్ క్యాస్ట్ కాదన్నారు. బీసీలకు ఉన్న తెలివి ప్రపంచంలో ఎవరికీ లేదని, దమ్ము ధైర్యం ఉన్న కులం బీసీ కులం అన్నారు. గత శాసనసభఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 6 నెలల్లోపు కులగణన చేపడుతామని చెప్పారని, ఆ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. కులగణన చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీలు పోరాటం చేస్తారని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుందారపు గణేష్‌చారి, బాలగాని బాలరాజు గౌడ్, సగర శేఖర్, వడ్నాల నరేందర్, డాక్టర్ చిర్ర రాజు, బీసీ సంక్షేమ సంఘం చిల్పూర్ మండల అధ్యక్షుడు బత్తుల రాజన్‌బాబు, దాడి మల్లయ్య, నాగరాజు, శోభారాణి, పద్మజతో పాటు పెద్ద సంఖ్యలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కరుణకు విజ్ఞప్తి



వాకాటి కరుణకు వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి తదితరులు

హనుమకొండ సిటీ, జూలై 18: అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఉద్యోగ విరమణ తరువాత లభించే ఆర్థిక ప్రయోజనాల అమలుకు సంబంధించిన ఉత్తర్వులను వెంటనే విడుదల చేయాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ వాకాటి కరుణకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతీ, ప్రధాన కార్యదర్శి రమాతార విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో వాకటి కరుణను కలిసి అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, కేంద్రాలకు సంబంధించిన సమస్యల పరిష్కార చర్యలను చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందచేశారు. రిటైర్మెంట్ అయిన టీచర్లకు రూ.2లక్షలు, హెల్పర్లకు లక్ష రూపాయలను ప్రభుత్వం అందచేయనున్నట్లు మంత్రి సీతక్క ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలియచేశారు. అయితే ఇందుకు సంబంధించిన జీవోను కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. అనారోగ్య సమస్యలతో ఉన్న టీచర్లు, హెల్పర్లకు వాలంటరీ రిటైర్మెంట్ ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, టీచర్లకు అదనపు పనులు అప్పగించరాదని, కేంద్రాల్లో వసతులు కల్పించాలనే తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి వేదవతితో పాటు ఎల్లమ్మ, శిరీష, పుష్ప, నాగలక్ష్మి, చిన్నమ్మడు, అనిత తదితరులు పాల్గొన్నారు.

అడవి జంతువుల కోసం 'వేట'కుక్కలు..



ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల వేటగాళ్లు విచ్చలవిడిగా అడవి జంతువులను మట్టుబెట్టి యథేచ్ఛగా వాటి మాంసాన్ని విక్రయిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు అడవి జంతువుల కోసం ఉచ్చులు బిగిస్తుంటే.. మరికొందరు విద్యుత్ వైర్లు అమరుస్తున్నారు. ఇంకొందరైతే ఏకంగా వేటకుక్కలను వినియోగిస్తూ అడవి జంతువులను వేటాడుతున్నారు. గురువారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం పల్లెగుట్ట సమీపంలో కొందరు వేటగాళ్లు అడవి జంతువుల ఇదిగో ఇలా సుమారు పది కుక్కలను వదలగా.. అవి పొలాలను జల్లెడపడుతూ కనిపించాయి. అయితే అటవీ అధికారులు స్పందించి వేటగాళ్లను కట్టడి చేసి అడవి జంతువులను కాపాడాలని జంతు ప్రేమికులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు.

ఫొటో : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, హనుమకొండ



హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఆందోళన చేస్తున్న దృశ్యం

ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో శిశువు రగడ

మగ శిశువుకు బదులు, ఆడ మృత శిశువునిచ్చారని బంధువుల ధర్నా

వరంగల్ మెడికల్, జూలై 18: తమకు మగ శిశువు పుడితే చనిపోయిన ఆడ శిశువును ఇచ్చారని తల్లిదండ్రులు హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఎదుట ధర్నాకు దిగారు. ఈ ఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన అనూష. బుధవారం ప్రసవం కోసం హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ప్రసవం చేశారు. అయితే చనిపోయిన ఆడ శిశువుడును ఇచ్చారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమకు మగశిశువు పుట్టాడని, ఈ స్థానంలో చనిపోయిన ఆడ శిశువును ఇచ్చారని కన్నీటిపర్యంతం అయ్యారు. వివాహ అనంతరం ఏడేళ్ల తర్వాత గర్భం ధరించిందని, ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే ఇలా చేశారని ఆరోపిస్తున్నారు. కాగా, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ.. తల్లిదండ్రులకు అనుమానం ఉంటే డీఎన్ఏ పరీక్షలకైనా తాము సిద్ధమే అన్నారు. కుటుంబసభ్యులకు ముందుగానే సమాచారం ఇచ్చామని వివరించారు.

గంగదేవిపల్లిని సందర్శించిన విదేశీ బృందం



గంగదేవిపల్లిని సందర్శించిన విదేశీబృందం

గీసుగొండ, జూలై 18: జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని ఇటలీ, సిసిలియా, ఎరిత్రియా దేశాలకు చెందిన ప్రతినిధి బృందం గురువారం సందర్శించింది. బాలవికాస సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 2 వారాల పాటు కమ్యూనిటీ డ్రీవెన్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చిన విదేశీ బృందం ఫీల్డ్‌విజిట్‌లో గంగదేవిపల్లిని సందర్శించినట్లు జిల్లా ట్రెయినింగ్ మేనేజర్ కూసం రాజమౌళి తెలిపారు. ఈ సందర్భంగా వారికి గ్రామాభివృద్ధిలో ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం, గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును, సాధించిన అవార్డులు, నగదు పురస్కారాలను రాజమౌళి వివరించారు. కార్యక్రమంలో బాలవికా స సంస్థ డైరెక్టర్ సింగారెడ్డి సునీత, ఆశలత, సుజాత, దీప, రిసోర్స్ పర్సన్స్ గూడ సరోజన, వితంతువుల కమిటీ అధ్యక్షురాలు మేడిద సుశీల పాల్గొన్నారు.

భద్రత చెక్కు అందించిన సీపీ



చెక్కు అందిస్తున్న సీపీ

వరంగల్ క్రైం, జూలై 18: గత నెలలో అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ రాజు కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రూ.7లక్షల 89వేల భద్రత చెక్కును అందచేశారు. గురువారం హనుమకొండలోని కమిషనరేట్ కార్యాలయంలో రాజు సతీమణి మాధవికి కమిషనర్ చెక్కు అందించారు. వారి కుటుంబ సభ్యుల పరిస్థితిని తెలుసుకున్న కమిషనర్.. మిగతా బెనిఫిట్స్ తొందరగా అందించాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ జలజ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ తదితరులు పాల్గొన్నారు.

సీకేఎం ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా షర్మిల

ఆర్ఎంవోగా యాకుబ్ పాషా.. బదిలీపై రానున్న వైద్యులు

గిర్మాజిపేట, జూలై 18: వరంగల్ సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ జి.షర్మిల, ఆర్ఎంవోగా డాక్టర్ యాకుబ్ పాషాలు నియమితులయ్యారు. గురువారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ బదిలీల్లో ప్రొఫెసర్ కేడర్‌లో ప్రస్తుత సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న గైనకాలజీ అండ్ అబ్‌స్ట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ టి.నిర్మలాకుమారి.. నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలకు బదిలీ అయ్యారు. హైదరాబాద్ గాంధీ వైద్య కళాశాలలో గైనకాలజీ అండ్ అబ్‌స్ట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ జి.షర్మిల వరంగల్ సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా బదిలీ అయ్యారు. అలాగే డిప్యూటీ సివిల్ సర్జన్ కేడర్‌లో ప్రస్తుత సీకేఎం ఆస్పత్రి ఆర్ఎంవో డాక్టర్ శ్యామ్ కుమార్ జనగామ డీఎంహెచ్‌వో కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్న డాక్టర్ యాకుబ్ పాషా ఆర్ఎంవోగా వస్తున్నారు. అలాగే సివిల్ అసిస్టెంట్ సర్జన్ కేడర్‌లో సీకేఎం ఆస్పత్రి రేడియాలజీ డాక్టర్ రాంబాబు దామెర పీహెచ్‌సీకి, డాక్టర్ వై.వనజ హసన్‌పర్తి పీహెచ్‌సీకి, పీపీ యూనిట్ డాక్టర్ శ్రీదేవి కడిపికొండ పీహెచ్‌సీకి బదిలీ అయ్యారు. కాగా, సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి రేడియోగ్రాఫర్ సిద్ధార్థ 40 శాతం బదిలీల్లో లేకపోవడంతో గురువారం జరిగిన కౌన్సెలింగ్‌లో సీకేఎం ఆస్పత్రిలోనే యథావిధిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం నర్సింగ్ అధికారులు, శనివారం ఫార్మసిస్టులు, ల్యాబ్‌టెక్నీషియన్‌లు, సీనియర్ అసిస్టెంట్‌లకు బదిలీ కౌన్సెలింగ్ జరగనుంది.

21న జిల్లా స్థాయి చెస్ టోర్నమెంట్

వరంగల్ స్పోర్ట్స్, జూలై 18: వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ అధ్వర్యంలో ఈ నెల 21న హనుమకొండ పబ్లిక్ గార్డెన్ సమీపంలోని టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి రేటింగ్ చెస్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు చీఫ్ ఆర్బిటర్ చిన్న రాముల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20న ప్రపంచ చదరంగం(చెస్) దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాల స్థాయిలో అండర్-7, 9, 11, 13 బాలబాలికల విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన క్రీడాకారులు శుక్రవారం టీటీడీ కల్యాణ మండపంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు 9963214108 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన డీఎస్సీ పరీక్ష

మొదటి సెషన్‌లో 89.6, రెండో సెషన్‌లో 89.13 శాతం మంది హాజరు

వరంగల్ ఎడ్యుకేషన్, జూలై 18: ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీ-2024 జిల్లాలో గురువారం నుంచి ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలో 5 పరీక్ష కేంద్రాల్లో సీబీటీ పద్ధతిలో నిర్వహిస్తున్న పరీక్ష ప్రశాంతంగా ప్రారంభమైంది. మొదటి రోజు ఉదయం పూట సెషన్‌లో 1,206 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 1,038 మంది హాజరు కాగా 168 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పూట నిర్వహించిన రెండో సెషన్‌లో ఒకే ఒక సెంటర్‌లో 138 మంది అభ్యర్థులకు గాను 123 మంది హాజరయ్యారు. మొదటి రోజు తొలి సెషన్‌లో 89.6 శాతం, మలి సెషన్‌లో 89.13 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం పూట సెషన్‌లో చైతన్య డీమ్డ్ టుబీ యూనివర్సిటీ పరీక్ష కేంద్రంలో 102 మంది, అయాన్ డిజిటల్ సెంటర్‌లో 216, జయ ఇనిస్టిట్యూట్ కేంద్రంలో 210, మోక్షిత సెంటర్‌లో 387, నోబెల్ టెక్నాలజీస్ సెంటర్‌లో 153 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. మధ్యాహ్నం పూట సెషన్‌లో అయాన్ డిజిటల్ కేంద్రంలో 123 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు స్థానిక నిర్వాహకురాలు డి. వాసంతి తెలిపారు.

యాప్, వెబ్ సైట్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించేలా అవగాహన కల్పించాలి..

హనుమకొండ టౌన్, జూలై18 : టీజీ ఎన్పీడీసీఎల్ యాప్, వెబ్‌సైట్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని నోడల్ ఆఫీసర్లను సీఎండీ ఆదేశించారు. గురువారం నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో ఏ విధంగా బిల్లు చెల్లించేలా అనే దానిపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్స్‌లో భాగంగా ఫీడర్లపై అంతరాయాలను తగ్గించడానికి ప్రతీ ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర ఏబీ స్విచ్‌లు మరమ్మతులు చేసుకొని, వాటిని ఓపెన్ చేసుకొని పని చేయడం ద్వారా అంతరాయాలు తగ్గుతాయన్నారు. ప్రతీ సర్కిల్‌లో ఇలా చేయడం ద్వారా అంతరాయాలు కనిష్టస్థాయికి తగ్గుతాయన్నారు. విద్యుత్ అంతరాయాలపై ఎప్పటికప్పుడు కిందిస్థాయి సిబ్బందికి మార్గనిర్దేశం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్‌కుమార్, సదర్‌లాల్, తిరుపతిరెడ్డి, సీజీఎంలు తిరుమల్‌రావు, కిషన్, రాజుచౌహాన్, కె.ఎస్.గుప్త, జీఎంలు గౌతమ్‌రెడ్డి, నాగప్రసాద్, వేణుబాబు, దేవేందర్, మాధవరావు, అన్నపూర్ణ, డీఈ (టి) శ్రీధరాచారి తదితరులు పాల్గొన్నారు.



ములుగులో బాణాసంచా కాలుస్తున్న కాంగ్రెస్ నాయకులు



లింగాల ఘనపురంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య



మహబూబాబాద్ రైతువేదికలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి

దేవరుప్పులలో పొలం వద్ద రైతులు, కాంగ్రెస్ నాయకుల సంబురాలు



మాఫీ జరిగె.. పండుగ వచ్చే..



హనుమకొండలోని డీసీసీబీ కార్యాలయం ఎదుట జరిగిన సంబరాల్లో డప్పు కొడుతున్న టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

ఎన్నికల హామీగా కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన మాట మేరకు రూ.2లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టింది. గురువారం రూ.లక్షలోపు రుణాలను మాఫీ చేస్తూ 'రుణమాఫీ పండుగ' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ క్రమంలో గ్రామాల్లో సీఎం రేవంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు చిత్రపటాలు, ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యేలు, నేతలు ర్యాలీలు.. ఎద్దులబండ్లతో ఊరేగింపులు నిర్వహించారు. బాణసంచా కాల్చారు. మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రైతులు కూడా తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక రైతువేదికల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరైన రైతులతో సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి అయ్యారు. ఈ సందర్భంగా పలువురు రైతులు సీఎంతో మాట్లాడి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



భూపాలపల్లి జిల్లా చిట్యాలలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



తొర్రూరు మండలం మాటేడులో ఎద్దులబండిపై నుంచి రైతులకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి



ఆత్మకూరు మండలం హౌజ్‌బుజుర్గ్ గ్రామంలో బైకు ర్యాలీలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



సీఎం రేవంత్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రైతు ఎల్లయ్య

మీకు రుణపడి ఉంటాం..

రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తాం

సీఎం రేవంత్‌తో బొల్లికుంట రైతు ఎల్లయ్య

శంభునిపేట, జూలై 18: రైతులకిచ్చిన మాట నిలుపుకొన్న సీఎం రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామని వరంగల్‌లోని ఉర్సు ప్రాంతానికి చెందిన రైతు బొల్లు ఎల్లయ్య అన్నారు. రుణమాఫీ సందర్భంగా గురువారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలో పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడగా అందులో భాగంగా వరంగల్‌కు చెందిన రైతు బొల్లు ఎల్లయ్య మాట్లాడుతూ.. రైతులకు ఒకే విడతలో రుణమాఫీ చేసి రైతులకు మేలు చేసిందని, సీఎంతో చెప్పారు. జోడో యాత్ర సభలో భాగంగా వరంగల్‌లో నిర్వహించిన సభలో ఇచ్చిన డిక్లరేషన్ మేరకు రైతు రుణమాఫీ చేయడం సంతోషంగా ఉందని చెప్పారు. తాము రాహుల్ గాంధీని ప్రధానిని చేస్తామని, ఆయన్ను వరంగల్‌కు మళ్లీ తీసుకురావాలని రేవంత్ రెడ్డిని కోరారు. అందుకు స్పందించిన సీఎం రేవంత్.. రైతు రుణమాఫీ వరంగల్ డిక్లరేషన్‌లోనే చెప్పామని అధికారంలోకి వచ్చి చేశామని గుర్తు చేశారు. రాహుల్‌గాంధీని వరంగల్ తీసుకొస్తే సభను విజయవంతం చేస్తారా అని ఎల్లయ్యను అడుగగా.. 5లక్షల మంది రైతులను తీసుకువస్తాం అని ఎల్లయ్య సమాధానం ఇచ్చారు.

బేతోలు హనుమాన్ ఆలయంలో చోరీ

మహబూబాబాద్ రూరల్, జూలై 18 : జిల్లా కేంద్రం శివారు బేతోలులో హనుమంతుడి దేవాలయం, నాగన్న గుడిలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. బేతోలులోని హనుమంతుడి దేవాలయం, నాగన్నగుడిలో ఉన్న కానుకల హుండీలను పగులగొట్టి అందులో ఉన్న సుమారు రూ.10 వేల నుంచి రూ.20 వేల నగదును అపహరించుకుపోయినట్లు చెప్పారు. ఫింగర్‌ప్రింట్స్ అధికారులు వేలిముద్రలను సేకరించారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హనుమంతుడి దేవాలయం, నాగన్న గుడిలో చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.

గ్రూప్ 2ను వాయిదా వేయాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జూలై18 : గ్రూపు-2 పరీక్షను వాయిదా వేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని జిల్లా గ్రంథాయలం ఎదుట గురువారం సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూపు-2 పరీక్షను వాయిదా వేయడం వలన చదువుకునేందుకు సమయం ఉంటుందని, ప్రభుత్వం వీరి ఆలోచనలను పరిగణనలోకి తీసుకొని వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సూర్యప్రకాష్, గందసిరి జ్యోతిబసు, గుండ్ల రాకేష్, కల్యాణ్, సంజయ్, మహేష్, వినయ్ పాల్గొన్నారు.

ప్రైవేటు స్కూల్‌పై విద్యాశాఖ కమిషనర్‌కు ఫిర్యాదు

కేసముద్రం, జూలై 18 : కేసముద్రం స్టేషన్ ఎస్‌వీవీ పాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా శ్రీచైతన్య స్కూల్ పేరిట అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు గురువారం డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్‌రాష్ట్ర కన్వీనర్, కోకన్వీనర్లు కామగోని శ్రవణ్, మున్నా గణేష్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పాఠశాలపై జిల్లా విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ విషయంలో పాఠశాలతో పాటు వారికి మద్దతు పలుకుతున్న జిల్లా విద్యాశాఖాధికారులపై కూడా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

53.2 మిల్లీమీటర్ల వర్షపాతం

మహబూబాబాద్ టౌన్, జూలై 18 : జిల్లాలో గురువారం 53.2 మిల్లీ మీటర్ల వర్షం కురవగా సగటున 3.3 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలోని కొత్తగూడ మండలంలో 4.2, గంగారంలో 2.8, బయ్యారంలో 1.2, గార్లలో 2.2, డోర్నకల్‌లో 4.4, కురవిలో 4.8, నెల్లికుదురులో 8.4, నర్సింహులపేటలో5.2, చిన్నగూడూరులో 7.8, మరిపెడలో 2.6, దంతాలపల్లిలో 2.0, తొర్రూరులో 6.2, పెద్దవంగరలో 1.4 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.



గూడూరు సొసైటీ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ వద్ద 101 కొబ్బరికాయలు కొడుతున్న చైర్మన్ చల్లా లింగారెడ్డి



తాళ్లసంకీసలో ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కేయూ పాలకమండలి సభ్యుడు బాలుచౌహాన్



గార్ల మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో బైక్‌ర్యాలీలో పార్టీ జెండాను ఊపుతున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్

అంబరాన్నంటిన సంబురాలు

మహబూబాబాద్ అగ్రికల్చర్, జూలై 18 : ప్రభుత్వం రూ.లక్ష వరకు రైతు రుణమాఫీ చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంబరాలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు చేసి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం మానుకోట మునిసిపల్ పరిధిలోని శనిగపురంలో మహిళా రైతులతో కలిసి వరి పొలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ జెండాలను ప్రదర్శించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, గుగులోతు రాములునాయక్, ధరంసోత్ నారాయణసింగ్, కమ్మగాని కృష్ణమూర్తి, గంగాధరి బాలరాజు, పూల్‌సింగ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

● జమాండ్లపల్లిలో జోహర్ బాల్‌మంచ్ జిల్లా చైర్మన్ పిట్టల నవీన్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. అంబాల ప్రవీణ్, గడ్డం శివ, చందు, మహేష్, అజయ్, రంజిత్, రాకేష్ పాల్గొన్నారు.

● మహబూబాబాద్ మండలం ముడుపుగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి, రమేష్‌చందర్ రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, మిట్టకంటి రాంరెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్ పాల్గొన్నారు.

● చిన్నగూడూరు దాశరథి సెంటర్‌లో కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, నాగేష్, రమేష్, ఆదామ్, శేఖర్, శంకరయ్య, పిల్లి వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

● గార్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. జడ్పీటీసీ జాటోతు ఝాన్సీలక్ష్మి, మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్‌లాల్, తాళ్లపల్లి కృష్ణగౌడ్, శంషాద్‌బేగం, గుండా వెంకట్‌రెడ్డి, హత్తిరాంనాయక్, పృధ్వీనాయక్, యాకూబ్ పాషా, ఎర్రగడ్డ శ్రీనివాస్, ఆడెపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

● కురవి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్ ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. నారాయణ, రాజేందర్, అంబటి వీరభద్రం పాల్గొన్నారు.



నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

● కొత్తగూడ అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, నాయకులు చల్లా నారాయణరెడ్డి, బానోత్ రూప్‌సింగ్, సుంకరబోయిన మొగిలి, లావణ్యవెంకన్న, సురేష్, వెంకన్న, బిక్షపతి పాల్గొన్నారు.

● నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవరెడ్డి, నాయకులు హెచ్.వెంకటేశ్వర్లు, గొల్లపల్లి ప్రభాకర్, కాసం లక్ష్మారెడ్డి, బాలాజీనాయక్, రావుల సతీష్, నాగరాజు, సాయిలు, మౌనేందర్, పూర్ణచందర్, రత్నపురం యాకయ్య, మద్ది రాజేష్ పాల్గొన్నారు.

● ఇనుగుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.

● గూడూరు మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, చిట్టి వెంకటేశ్వర్లు, కొమ్మాలు, శ్రీపాల్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, చంటి స్వామి, సతీష్‌రావు, యాకయ్య, సయ్యద్ పాల్గొన్నారు. గూడూరు సొసైటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి క్షీరాభిషేకం నిర్వహించారు. 101 కొబ్బరి కాయలు కొట్టారు. కత్తి స్వామి, అమరేందర్‌రెడ్డి, యాకూబ్ పాషా, చల్లా వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, కుమారస్వామి, యాకాంబ్రం, మల్లేష్, సురేష్, సారయ్య, వెంకన్న పాల్గొన్నారు.



చిన్నగూడూరులో సీఎం, ప్రభుత్వవిప్ రాంచంద్రునాయక్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం కాంగ్రెస్ పార్టీ నాయకులు

● కేసముద్రం మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే మురళీనాయక్ క్షీరాభిషేకం చేశారు. అంబేద్కర్ సెంటర్‌నుంచి రైతువేదిక వరకు బైక్‌ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఉపాధ్యక్షు అంబటి మహేందర్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు గుగులోతు దస్రు నాయక్, బాలునాయక్, గండి శ్రీనివాస్, పి.వెంకట్‌రెడ్డి, భైరు వెంకన్న, కీర్తి సురేందర్, ఏవో వెంకన్న పాల్గొన్నారు.

● సీరోలులో మండలం తాళ్లసంకీసలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వవిప్ జాటోతు, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ పాలకమండలి సభ్యుడు మూడ్ బాలుచౌహాన్, కామ సంజీవరావు, ప్రతాపని బిక్షమయ్య, పుల్లయ్య, విజయ్‌కుమార్, రవికుమార్, ప్రశాంత్, ఉమేష్, ఉపేందర్, శ్రీరాములు, లింగయ్య, రజనీకాంత్, వీరన్న పాల్గొన్నారు. చింతపల్లిలో నిర్వహించిన వేడుకల్లో జెరిపోతుల రంగన్న, రమేష్, కిషన్, చందులాల్, లాల్‌సింగ్, హత్తిరాం, వీరన్న, జానీ, సతీష్, నరేష్, యాకయ్య, మధు, మంగీలాల్ పాల్గొన్నారు.

● డోర్నకల్ గాంధీసెంటర్‌లో రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోతు రాంచంద్రునాయక్ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, నాయకులు తాళ్లూరి హనుమ, మాద శ్రీనివాస్, సుమీర్‌చంద్ జైన్, శీలం శ్రీనివాస్, శీలం భాగ్యలక్ష్మి, రహీం, నాని, మున్నా, ఖాదర్‌బాబా, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

● తొర్రూరు : రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, లక్షల మంది కర్షకుల కళ్లలో ఆనందం చూసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నారని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని మాటేడులోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, మొక్కలు నాటారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని రైతులతో కలిసి విన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని 6 మండలాల్లో 16, 644 మంది రైతులకు రూ.80 కోట్ల 65లక్షల 68 వేల రైతు రుణమాఫీ అందిస్తారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సంతోష్, సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఊరూరా రుణమాఫీ పండుగ

(5వ పేజీ తరువాయి)

బిక్షమయ్య, తహసీల్దార్‌లు సునిల్‌రెడ్డి, శారద, ఎంపీడీవో వీరబాబు, ఏవో మంజుఖాన్, ఏఈవో రమేష్, పున్నమి, కల్యాణ్ పాల్గొన్నారు.

● కొత్తగూడ రైతు వేదికలో తహసీల్దార్ రమాదేవి, జడ్పీటీసీ పుష్పలత, వ్యవసాయాధికారి ఉదయ్, రూప్‌సింగ్, సారయ్య, ఏఈవోలు పాల్గొన్నారు.

●నెల్లికుదురులో వ్యవసాయాధికారి రవీందర్‌రెడ్డి, ఏదళ్ల యాదవరెడ్డి, ఏఈవోలు ప్రవీణ్, నాయకులు కాసం లక్ష్మారెడ్డి, వెంకటేష్, శంకర్, సతీష్, బాలాజీనాయక్ పాల్గొన్నారు.

●పెద్దవంగర రైతు వేదికలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, టెక్నికల్ ఏవో స్వామి, ఏఈవోలు ప్రవళిక, యశస్విని పాల్గొన్నారు.

‘ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి’



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నెల్లికుదురు జులై 18 : ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కె.రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏకు మార్చాలన్నారు. చెరువులు కుంటలు ముదిరాజ్‌ల ఆధీనంలో ఉంచాలన్నారు. ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంక్షేమం కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుండ వెంకన్న, కుక్కల ఐలయ్య, నారబోయిన మల్లయ్య, గువ్వ శ్రీనివాస్, తోట రమేష్, కోల సోమయ్య, బత్తిని వెంకన్న, పిట్టల యాకయ్య, జలక వీరయ్య, బాదఉప్పలయ్య, బిక్షపతి, బడారి మల్లయ్య, మంద అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి



మల్లమ్మ (ఫైల్)

కొత్తగూడ, జూలై 18 : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండలంలోని పొగుళ్లపల్లిలో గురువారం జరిగింది. ఎస్సై దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం. పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన నన్నెబోయిన మల్లమ్మ (95) బుధవారం రాత్రి రోడ్డు పక్కన నడుస్తుండగా ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలైంది. మల్లమ్మను ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్టు ఎస్సై దిలీప్ పేర్కొన్నారు.

‘రైతులకు హక్కుపత్రాలు కల్పించాలి’

● సీపీఐ మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ అజయ్‌సారథిరెడ్డి

మహబూబాబాద్ టౌన్, జూలై 18 : అనేక ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో సేద్యం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్న రైతులకు హక్కుపత్రాలు కల్పించాలని సీపీఐ మానుకోట మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. ఈ మేరకు కురవిలో సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్‌కు హాజరైన రాష్ట్రకార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ మండలం ముడుపుగల్ గ్రామంలో గత 22 సంవత్సరాలుగా ప్రభుత్వ భూముల్లో సేద్యం చేసుకుంటున్న రైతులకు హక్కుపత్రాలు కల్పించాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి ముడుపుగల్ రైతుల సమస్యను తీసుకుపోయి న్యాయం చేయాలని ఎమ్మెల్యే సాంబశివరావును కోరినట్లు చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఆయన అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్తావించి ప్రభుత్వం దృషికి తీసుకుపోయి రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారని వివరించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల కార్యదర్శి తండా సందీప్, సహాయ కార్యదర్శి లింగ్యానాయక్, శ్రీనివాస్, సతీష్, మేక వీరన్న, సాయి, శేఖర్, వినయ్, మునేందర్ పాల్గొన్నారు.

భూ తగాదా కేసులో నలుగురికి జైలు

తొర్రూరు, జూలై 18 : మండలంలోని వెలికట్టె శివారు చెల్లంకుంట తండాకు చెందిన నలుగురు వ్యక్తులకు భూతగాదా కేసులో సంవత్సరం జైలు శిక్షతోపాటు రూ.500 జరిమానాను తొర్రూరు సివిల్ జడ్జి మట్ట సరిత విధించారని ఎస్సై జగదీష్ గురువారం తెలిపారు. 2017 సంవత్సరంలో చెల్లంకుంట తండాకు చెందిన మాలోత్ గంగమ్మ ఆమె భర్త సోమానిని వ్యవసాయ భూమి వద్ద గెట్టు విషయంలో అదే తండాకు చెందిన నలుగురు వ్యక్తులు గొడవ పడి గాయపర్చారు. గంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశారు. అప్పటి డీఎస్పీ రమణమూర్తి కేసు నమోదు చేసి చార్జీషీట్ ఫైల్ చేశారు. సాక్ష్యాధారాలతో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనంద్ వాదోపవాదాల మేరకు జూనియర్ సివిల్ జడ్జి సరిత తండాకు చెందిన మాలోత్ దేవ్లా, పూలి, అనిల్, పార్వతిలకు సంవత్సరం జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.500 జరిమానా విధించారని తెలిపారు.

నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలి

● ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

డోర్నకల్, జూలై 18 : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో కూడిన నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. గురువారం మునిసిపల్ కేంద్రంలోని సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్‌లో దేశానికి అవసరమైన నాయకులుగా తయారు కావాలని చెప్పారు. అనంతరం స్థానిక బ్రిలియంట్ హైస్కూల్లో నూతనంగా నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో పసాల అంటోని, ఎలెన్‌రాణి, వక్కంతుల అప్పారావు, కోటి లింగం, మాద శ్రీను, తాళ్లూరి హనుమ, గంగాధర్, తాళ్లూరి రామయ్య, ఖాదర్‌బాబా, ఫరీద్ పాల్గొన్నారు.

ఎంచగూడెంలో నేడు జనశక్తి నేత భరత్ సంస్మరణ సభ



కొత్తగూడ, జూలై 18 : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమంలో చేరి అమరుడైన జనశక్తి నాయకుడు భరత్ సంస్మరణ సభను నేడు ఎంచగూడెంలో నిర్వహిస్తున్నట్టు కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పేర్కొన్నారు. ఎంచగూడెం గ్రామానికి చెందిన బండి కొమురయ్య, నర్సమ్మ దంపతులు కుమారుడు భరత్ సీపీఐ (ఎంఎల్) జనశక్తి పార్టీకి ఆకర్శితుడై 1986లో దళంలో చేరాడు. దళసభ్యుడి స్థాయి నుంచి దళ కమాండర్‌గా, కేకేడబ్ల్యూ కార్యదర్శిగా భరత్ అలియాస్ దేవన్న అలియాస్ జార్జిగా ఉద్యమ ప్రస్థానం కొనసాగింది. 2000 జూలై 19న కొత్తగూడ, ములుగు మండలాల సరిహద్దులోని సరసనపల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భరత్ మృతి చెందాడు. భరత్ కుమారులు ఉన్నత చదువులు చదివారు. పెద్దకుమారుడు బిట్స్ కళాశాలలో హెచ్ఓడీగా, చిన్న కుమారుడు హైదరాబాద్‌లో ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. భరత్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు శుక్రవారం నిర్వహించనున్న సంస్మరణ సభలో అరుణోదయ విమలక్క, అమర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, నకిరేకల్ ఎమ్మెల్యే నోముల వీరేశం, పుష్పక్క పాల్గొంటారని వారు తెలిపారు.

‘సిబ్బంది కొరతను నివారించాలి’

గార్ల జూలై 18 : మండల కేంద్రంలోని సీహెచ్‌సీ ఆస్పత్రిలో సిబ్బంది కొరతతో పాటు మౌళిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్‌కు మండల ఐద్వాసంఘం కార్యకర్తలు స్వయంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అదే విధంగా ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో కందునూరి కవిత, మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, కందునూరి సుజాత, వంగూరి పద్మ, చింత మౌనిక లక్ష్మి, మరియమ్మ పాల్గొన్నారు.



మరిపెడ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

ఆశా వర్కర్ల ధర్నా

మరిపెడ, జూలై 18 : కరోనా కష్టకాలంలో పట్టణ, పల్లె ప్రజలకు విశిష్ట సేవలు అందించిన ఆశా వర్కర్లకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వాలని ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఐనాల ఉపేంద్ర, సీఐటీయూ జిల్లా నాయకుడు దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మరిపెడలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న, ఉపేంద్ర మాట్లాడారు. ఊరూరా, పల్లె పల్లెనా ఆశా వర్కర్లందరు ఎంతో కష్టపడి రోగులకు రాత్రింబవళ్లు సేవలు అందిస్తున్నట్లు గుర్తుచేశారు. వారికి కనీస వేతన చట్టాన్ని అమలు చేసి వేతనం, పీఎఫ్ తదితర బెనిఫిట్స్ సౌకర్యాలు కలిపించాలన్నారు. ఈ ధర్నాలో ఆశావర్కర్స్ యూనియన్ బాధ్యులు ఆసియా, మంగమ్మ, నిర్మల, వసంత, శ్రీజ పాల్గొన్నారు.

‘ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి’

పెద్దవంగర, జూలై 18 : రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) నిరంతరం కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ పాఠశాలలో మండల అధ్యక్షుడు గొట్టిముక్కల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీఆర్‌టీయూ సంఘం ఉపాధ్యాయులకు వెన్నుదన్నుగా నిలిచిందని, వారి ఆత్మగౌవవాన్ని పెంపొందించిందని తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘాన్ని మరింత పటిష్టం చేస్తామని వెల్లడించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అందరి సమన్వయంతో పని చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అలాగే పదోన్నతి, బదిలీపై వెళ్ళుతున్న ఉపాధ్యాయులను సన్మానించారు. అంకిత భావంతో పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌కుమార్, ప్రభాకర్‌రెడ్డి, సురేష్, అంజయ్య, యాకుబ్‌పాషా, నరేందర్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

మరిపెడ, జూలై 18 : మరిపెడ విలేజీలోని దళిత కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన ట్రాన్స్‌కో అధికారులకు, సిబ్బందికి 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పర్శరాములు గురువారం కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ ఇబ్బందులు తీర్చేందుకు ప్రభుత్వం 25కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరీ చేసింది. దీని ఏర్పాటుకు కృషి చేసిన మునిసిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి, వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ట్రాన్స్‌కో ఏడీఏ లోకనాథ్‌రెడ్డి, ఏఈ పావనీకి అయన అభినందనలు చెప్పారు. సబ్ ఇంజినీర్ మహమూద్, ఫోర్‌మెన్ యాకయ్య, సిబ్బంది రమణయ్య, బీకోజీ, నాగమల్లు, ఉమేశ్, కాలనీ నాయకులు గోల్కొండ వెంకన్న, వీరబాబు, సైదులు, ఉప్పలయ్య ప్రభాకర్, వీరన్న, మున్సిపల్ సిబ్బంది అశోక్, ఉపేందర్ పాల్గొన్నారు.

‘జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తాం’

తొర్రూరు, జూలై 18 : జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (143) జాతీయ కౌన్సిల్ సభ్యుడు తీగల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు శేఖర్‌తో కలిసి సభ్యత్వ నమోదు ప్రారంభించి ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి నిధులు కేటాయించి జర్నలిస్టులను ఆదుకున్నది 143 అని, సంఘంపై ఆసక్తి ఉన్న జర్నలిస్టులు నూతన సభ్యత్వ నమోదుతో పాటు పాత సభ్యులు రెన్యువల్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణప్రసాద్, వినోద్ రెడ్డి, ఇమ్మడి రాంబాబు, టి.సదాశివరావు, సుమన్, శ్రీధర్, యాకన్న, కిరణ్, విక్రమ్, సురేందర్, అమీర్ పాల్గొన్నారు.

ప్రాణాలు పోతుంటే ఊరుకోం : సీఐ

● జాతీయ రహదారులపై ఏర్పడిన గుంతల పరిశీలన

తొర్రూరు, జూలై 18 : ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆదేశాల మేరకు తొర్రూరు పోలీస్ సర్కిల్‌లోని జాతీయ రహదారి 563లో సుమారు 43 కిలోమీటర్ల మేర ఏర్పడిన గుంతలను తొర్రూరు సీఐ సంజీవ, స్టేషన్ పరిధిలోని ఎస్సైలు, జాతీయ రహదారి సైట్ మేనేజర్ కిరణ్‌తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిపెడ నుంచి తొర్రూరు వరకు ఉన్న జాతీయ రహదారిపై చాలా చోట్ల గుంతలు ఏర్పడ్డాయని, ఇవి ప్రమాదాలకు నిలయంగా మారాయన్నారు. శివారు రోడ్లు కటింగ్ చేసి వదిలేయడంతో ప్రమాదకరంగా మారి రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్యాచ్ వర్క్‌లు, నిర్మాణ పనులు చేపట్టాలని ఎన్‌హెచ్ అధికారులతో మాట్లాడామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జగదీష్, రాజు, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుంతలను పూడ్చివేయించిన ఎస్సై



ఎన్‌హెచ్‌ఏపై ఏర్పడిన క్రాక్స్, గుంతలను కూలీలతో పూడ్చివేయిస్తున్న ఎస్సై సంతోష్

మరిపెడ, జూలై 18 : మరిపెడ మున్సిపల్ పరిధితో పాటు నీలికుర్తి స్టేజీ వరకు ఎన్‌హెచ్ఏ 563పై ఏర్పడిన క్రాక్స్, గుంతలను మరిపెడ ఎస్సై సంతోష్ తన సిబ్బంది సహాయంతో కూలీలను ఏర్పాటు చేసి కంకర, సిమెంట్, మిక్స్‌తో పూడ్చి వేయించారు. గురువారం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం ప్రమాదాల నివారణ-రోడ్డు భద్రతలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఎస్సై తన సొంత ఖర్చులతో నిర్వహించారు. ఎస్సై ఔదార్యాన్ని చూసి వాహనదారులు మెచ్చుకుంటున్నారు. కాగా, మరిపెడ పీఎస్‌కు చెందిన ముజఫర్ అనే పీసీ బొచ్చెలతో సిమెంట్ కంకర మిక్స్‌ను మోసుకరావడం ఆకర్షనీయంగా నిలిచింది.

‘ఉద్యమకారులను ఆదుకోవాలి’

కేసముద్రం, జూలై 18 : రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేసిన విధంగా ఉద్యమకారులను కూడా ఆర్థికంగా ఆదుకోవాలని మలిదశ ఉద్యమనాయకుడు చాగంటి కిషన్ కోరారు. కేసముద్రం అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపి ఆర్థికంగా చితికిపోయిన ఉద్యమకారులకు ఇంటిస్థలాలు, ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారులు వేం నర్సింహారెడ్డి, కాల్వగర్ బాల్‌మోహన్, గాండ్ల మలేంద్రం, సోమారపు వెంకటయ్య, తోట సుధాకర్, జక్కుల కొమురయ్య, వాంకుడోత్ సూర్య, కంచ ఐలయ్య పాల్గొన్నారు.